జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

ఆదివారం 11-5-2025 పేజీలు : 4




## విలువలతో కూడిన విద్యతోనే గుర్తింపు

మున్సిపల్ కమిషనర్ స్పందన

2 లో..

# నిరంతరం నిఘా..




సిరిసిల్ల : దేశ సరిహద్దుల్లో యుద్ధ పరిణామాల నేపథ్యంలో శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లాలో నిరంతరం నిఘా పెంచి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఎస్పీ మహేష్ బీ గితే నేతత్వంలో జిల్లాలో వివిధ ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ప్రత్యేక బలగాలతో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా జిల్లాలోని వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి దేశ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుండడంతో వేములవాడ దేవస్థానంతో పాటు నాంపల్లి గుట్ట, జిల్లాలోని సందర్శన ప్రాంతాలను పోలీసులు తనిఖీ చేశారు. జిల్లాలోని మిడ్ మానేరు ప్రాజెక్టు, అన్నపూర్ణ ప్రాజెక్ట్, ఇతర జనసంచారాలు ఉండే ప్రాంతాలను తనిఖీలు చేశారు. ప్రధానమైన సిరిసిల, వేములవాడ బస్‌స్టేషన్లలో తనిఖీలతో పాటు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో లాడ్జిలు, హెూటళ్లు అనుమానిత ప్రాంతాలపై దృష్టి సారించారు. ప్రత్యేకంగా పోలీస్ బృందాలు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. హెూరెత్తుతున్న 'జై హింద్' నినాదాలు 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావాలి.. దేశం సత్తా చాటాలి, సైన్యం సురక్షితంగా ఉండాలని కాంక్షిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో హెూమాలు పూజలు, సంఘీభావ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలోని పలు దేవాలయాల్లో రాజకీయాలకతీతంగా స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, వివిధ పార్టీల నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సైన్యానికి అండగా జిల్లా వ్యాప్తంగా జై హింద్, భారత్ మాతాకీ జై.. నినాదాలతో సంఘీభావ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఎటు చూసినా జిల్లాలో ఆపరేషన్ సిందూర్ ఎలా సాగుతోందనే చర్చ కొనసాగుతోంది. బార్డర్‌లో మన జవాన్లు.. ఆపరేషన్ సిందూర్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా జవాన్లు వివిధ హెూదాల్లో ప్రాణాలను ప్రాణంగా పెట్టి యుద్ధభూమిలో ముందుకు సాగుతున్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదంపై భారత్ తలపెట్టిన యుద్ధంలో జిల్లాకు చెందిన జవాన్లు భాగస్వాములు అవుతున్నారు. ఆపరేషన్ సిందూర్‌లో జిల్లా జవాన్లు ఉండడాన్ని తలచుకుంటూ వారి కుటుంబ సభ్యులు, ప్రజలు భావోద్వేగాలకు లోనవుతున్నారు.

## కోరుట్ల పట్టణంలో పోలీసుల తనిఖీలు



2 లో..

కోరుట్ల మే 10

ప్రజాజ్యోతి ప్రతినిధిః సాధారణ తనిఖీల్లో భాగంగా కోరుట్ల పట్టణంలోని రద్దీ ప్రాంతాలయిన కొత్త బస్టాండ్, కిసాన్ షాపింగ్ మాల్, ఆర్బి హెూటల్, పూజ స్వీట్ హౌస్ తదితర ప్రాంతాల్లో కోరుట్ల ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ తో శనివారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

## భూ నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన పరిహారం అందించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని మండలంలో పుట్టపాక గ్రామంలో భూనిర్వాసితుల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

మిగతా 2లో...



# విలువలతో కూడిన విద్యతోనే గుర్తింపు

### మున్సిపల్ కమిషనర్ స్పందన







**జగిత్యాల టౌన్,మే 10, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని గీతా విద్యాలయం ఉన్నత పాఠశాలలో వేసవి సెలవుల్లో బాల బాలికల కోసం మాధవ సేవా పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 1 నుండి 10 వరకు గీత విద్యాలయం ఆవరణలో నిర్వహించిన సంస్కార సాధన శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల మున్సిపల్ కమిషనర్.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యతోనే సమాజం లో గుర్తింపు వస్తుంది అలాగే భారతీయ సంస్కృతిలో ఉన్న గొప్పతనమే సంస్కారమని అన్నారు.నేటి విద్యావిధానం లో కేవలం ర్యాంకుల వెంట పడి పిల్లలకు సంస్కారం అందించడం లో విఫలం అవడం వల్లే సమాజం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటుందన్నారు.ఈ నేపథ్యంలో మాధవ సేవా పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవి సెలవులను సద్వినియోగ పరిచేవిధంగా సంస్కార సాధన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. పది రోజుల పాటు విద్యార్థులు నేర్చుకున్న శారీరక,సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అందరినీ అలరించారు.ఈ కార్యక్రమం లో ఆర్ ఎస్ ఎస్ జిల్లా సంఘ్ ఛాలక్ డా. అకుతోట శ్రీనివాసరెడ్డి,నగర సంఘ్ చాలక్ జిడిగె పురుషోత్తం, డా.చింత రమేష్,అశోక్ రావు,మహిపాల్ రెడ్డి, చంద్ర శేఖర్,శివ కుమార్, సంతోష్,రమేష్,రాజు, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల అంతమే లక్ష్యంగా భారత్ పంతం

**భారత త్రివిధ దళాలకు హ్యాట్సాఫ్..." సెల్యూట్ టూ ఇండియన్ ఆర్మీ"**

**మోది కి చెప్పుకోమన్న ఉగ్రవాదుల భరతం పడుతున్న త్రివిధ దళాలు...**

**చెదిరిన సింధూరం సాక్షిగా "ఆపరేషన్ సింధూర్ " తో దీటుగా బదులు , ప్రతీకారం ....**

**పహల్గం లో ఆడబిడ్డలకు జరిగిన అన్యాయానికి ఆడబిడ్డలతోనే దయాదీ దేశానికి గుణపాఠం,**

**ఆపరేషన్ సింధూర్ కి నాయకత్వమై భరతమాత నుదిటిన విజయ తిలకం దిద్దిన వీరవనితలకు వందనం.....**

**కాంగ్రెస్ హయాంలో ఉగ్రవాదులు విచ్చలవిడిగా దేశంలో జరిపిన దాడులకు, మారణ హెూమానికి ఏనాడూ దీటుగా బదులివ్వలే.. ఆర్మీకి పూర్తి స్వేచ్ఛనివ్వలే....**

**సమర్థవంతమైన ప్రధాని మోదీ నాయకత్వంలో ఉగ్రవాదుల పీచమనిచేలా కఠిన, నిర్ణయాత్మక నిర్ణయాలు ....**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర...**



**కరీంనగర్ బ్యూరో, మే 10, (ప్రజాజ్యోతి):** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గం లో ఉగ్రముకలు జరిపిన దాడిలో 26 హిందూ పురుషులు ప్రాణాలు కోల్పోయారని , భార్యల కళ్ళముందే అతి కిరాతకంగా భర్తలను చంపి ఉగ్రవాదులు ఆడబిడ్డల నుదుటిన సింధూరాన్ని దూరం చేసి, మోడీకి చెప్పుకపోమన్న ఉగ్రవాదుల అంతమే లక్ష్యంగా భారతదేశం పంతంతో ఉందని, చెదిరిన సింధూరం సాక్షిగా "ఆపరేషన్ సింధూర్ " తో ఉగ్రముకులకు, దాయాది దేశానికి భారత్ దీటుగా బదులిచ్చిన నేపథ్యంలో దేశంలో అందరి నోట "సెల్యూట్ టూ ఇండియన్ ఆర్మీ" అనే మాట వినిపిస్తుందని , ఉగ్రవాదులకు, పాకిస్తాన్ కు, ప్రపంచ దేశాలకు దేశశక్తిని చాటి చెప్పిన భారత త్రివిధ దళాల కు హ్యాట్సాఫ్ చెబుతూ ప్రతి భారతీయుడు గర్వంతో, ఆనందంతో ఉన్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. శనివారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ పహల్గాం ఉగ్రముకలు అత్యంత కిరాతకంగా జరిపిన కాల్పులతో ఆడబిడ్డలకు తీవ్ర అన్యాయం జరిగిందని, కేవలం పురుషులనే లక్ష్యంగా చేసుకొని హత్య చేయడం వల్ల అనేకమంది స్త్రీలు వితంతువులుగా మిగిలిపోయి, సింధూరం ను కోల్పోయారన్నారు. బాధిత మహిళలకు సాంఘిక న్యాయం చేసేలా, పసుపు కుంకుమలు కోల్పోయిన తల్లులకి న్యాయం చేయడానికి దేశ త్రివిధ దళాలు చేపట్టిన " ఆపరేషన్ సింధూర్" బాధ్యతలను ఆడబిడ్డ లకే బాధ్యతలు అప్పగించారని తెలిపారు. ఆర్మీ, నేవీ లకు చెందిన కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ ల నాయకత్వంలో "ఆపరేషన్ సింధూర్"మొదలైందని, పాకిస్తాన్లోని 9 ఉగ్ర శిబిరాలపై మెరుపు దాడులు చేపట్టి, వందమంది ఉగ్రవాదులను హతమార్చారని పేర్కొన్నారు. ఆడబిడ్డలకు అన్యాయం చేసిన దాయాది దేశ ఉగ్రముఖలకు, అదే ఆడబిడ్డలతో తగిన గుణపాఠం, బుద్ధి చెప్పారని, ఆపరేషన్ సింధూర్ కి నాయకత్వం వహించి భరతమాత నుదుటిన వీర విజయ తిలకం దిద్దిన వీర వనితలు , కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ లకు యావత్ దేశం వందనాలు తెలియజేస్తుందని చెప్పారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని దెబ్బ తీసేలా వ్యవహరించే వారిపై మోడీ ప్రభుత్వం కఠిన వైఖరితో ఉందని తెలిపారు. ఉగ్రవాదుల పీచమని చేలా ప్రధాని మోదీ కఠిన, నిర్ణయాత్మక నిర్ణయాలు తీసుకుం టున్నారని పేర్కొన్నారు. సమర్థవంతమైన ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ పాలన విజయవంతంగా కొనసాగుతుందని , ఏ విషయంలోనూ ప్రపంచం ముందు తలవంచే పరిస్థితుల్లో నేడు భారతదేశం లేదన్నారు. పహల్గం లో ఉగ్రవాదులు చేసిన దాడి, అన్యాయాన్ని నిలదీసిన ఒక బాధిత మహిళతో ఆ ఉగ్రవాదులు చెప్పిన ఒక్క మాట (మోడీకి చెప్పుక పో) నేడు పాకిస్తాన్ కు ముచ్చెమటలు తెప్పిస్తుందని, యుద్ధ భయం ఏమిటో రుచి చూపించి, . ఇండియన్ ఆర్మీ పవర్ ఏంటో దాయాది దేశానికి మరొకసారి తెలిసి వచ్చేలా చేసిందన్నారు. కాంగ్రెస్ హయాంలో దేశంలోని అనేక ప్రాంతాల్లో ఉగ్రవాదుల దాడులు జరిపి , మారణ హెూమం సృష్టించి వందల సంఖ్యలో సామాన్య ప్రజలు ప్రాణాలను గాలిలో కలిపేసిన ఉగ్రవాదులను మట్టి కరిపించే ప్రయత్నం కాంగ్రెస్ ఏనాడు చేయలేదని విమర్శించారు. ఉగ్రవాదులను తుదముట్టించే శక్తి సామర్థ్యాలు, ధైర్య సాహసాలు ఇండియన్ ఆర్మీకి ఉన్నా కాంగ్రెస్ హయాంలో ఆర్మీ కి పూర్తి స్వేచ్ఛను ఇవ్వలేదన్నారు. కానీ మోడీ ప్రభుత్వం ఉగ్రవాదుల ఏరివేతల విషయంలో కఠిన వైఖరితో ఉందని, దేశ భద్రత విషయంలో భారత త్రివిధదళాలకు పూర్తిస్వేచ్ఛనిచ్చిందన్నారు. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్ లతో ఇండియన్ ఆర్మీ సత్తా ఏంటో ప్రపంచానికి చూపెట్టిందన్నారు.

## కోరుట్ల పట్టణంలో పోలీసుల తనిఖీలు



**కోరుట్ల మే 10 ప్రజాజ్యోతి ప్రతినిధి:**సాధారణ తనిఖీల్లో భాగంగా కోరుట్ల పట్టణంలోని రద్దీ ప్రాంతాలయిన కొత్త బస్టాండ్, కిసాన్ షాపింగ్ మాల్, ఆర్బి హెూటల్, పూజ స్వీట్ హౌస్ తదితర ప్రాంతాల్లో కోరుట్ల ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ తో శనివారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తగా తనిఖీలు చేపట్టినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## భూ నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన పరిహారం అందించాలి

### .జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మంథని మండలంలో పుట్టపాక గ్రామంలో భూనిర్వాసితుల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -10:**జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం మంథని మండలంలో పుట్టపాక గ్రామంలో భూ నిర్వాసితుల సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వరంగల్ మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు సరైన పరిహారం అర్హతల ఆధారంగా అందాలని అన్నారు. రైతులు అందించిన భూములలో ఉన్న బావులు, మోటార్, పైప్ లైన్, పండ్ల , అటవీ చెట్లు మొదలగు నిర్మాణాలకు పరిహారం సరిగ్గా అందలేదని నిర్వాసితులు దరఖాస్తులు అందించారని కలెక్టర్ తెలిపారు. నిర్వాసితులు అందించిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హతల ఆధారంగా భూ సేకరణ జరిగే భూములలో ఉన్న నిర్మాణాలకు సరైన విలువ చూపిస్తూ ప్రతిపాదనలు తయారు చేసి అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.భూములు కోల్పోతున్న నిర్వాసితులకు భూమిలో ఉన్న ప్రతి నిర్మాణానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందజేసేలా చర్యలు తీసుకుంటామని, అధికారులు అందించే నివేదిక ప్రకారం జాతీయ రహదారుల సంస్థకు ప్రతిపాదనలు పంపి నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో సురేష్ , జిల్లా అటవీశాఖ అధికారి శివయ్య, ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్, హార్టికల్చర్ జిల్లా అధికారి జగన్మోహన్ రెడ్డి, తహ సిల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల స్మారకార్థం ఖని లో మజ్జిగ పంపిణీ



**గోదావరిఖని , మే 10 (ప్రజా జ్యోతి):** తల్లిదండ్రుల స్మారకర్థం గోదావరిఖనిలో వారి కుమారుడు మజ్జిగ పంపిణీ చేశారు.శనివారం స్థానిక రమేష్ నగర్ ఆటో యూనియన్ కార్యాలయం ఆవరణలో తాజుద్దీన్ బాబా దర్బార్ నిర్వాహకులు నారాదాసు సతీష్ రావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ తన తల్లిదండ్రుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి ఏటా మజ్జిగ పంపిణీ చేస్తున్నామని,ఈ వేసవిలో కూడా చలివేంద్రం,మజ్జిగ పంపిణీ చేస్తున్నామన్నారు.ఈ ప్రాంత బాటసారులు,ఆటో డ్రైవర్లు,స్థానిక ప్రజల కోసం ఆటో డ్రైవర్ల సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

# 24 గంటల్లోనే దొంగలను ఛేదించిన సుల్తానాబాద్ పోలీసులు

**-అదుపులోకి తీసుకున్న 15 కిలోల ఇత్తడి సామాగ్రి-వివరాలను వెల్లడించిన ఎస్సై శ్రావణ్ కుమార్**

**సుల్తానాబాద్ మే 10 (ప్రజా జ్యోతి):** దొంగతనాలు చేసి జల్సాగా జీవితం గడపాలని ఆలోచించిన ఇద్దరు దొంగలను 24 గంటలు గడవక ముందే సుల్తానాబాద్ పోలీసులు చాకచక్యంగా చేదించి అదుపులోకి తీసుకున్నారు.ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం మండలంలోని దేవునిపల్లి శ్రీ లక్ష్మీ నంబలాద్రి దేవాలయంలో అర్ధరాత్రి సమయంలో ఇద్దరు దొంగలు చోరీకి పాల్పడగా పోలీసులు అధునాతన టెక్నాలజీని వినియోగించి ప్రస్తుతం పెద్దపల్లి శాంతినగర్ లో ఉంటున్న జూలపల్లి మండలం తెలుకుంట గ్రామానికి చెందిన.కుర్ర రవి( 25 ) సంవత్సరాలు రవి మిత్రుడు పెద్దపల్లి శాంతినగర్ కు చెందిన ఆటో డ్రైవర్ ఎండి అన్వర్ ఇద్దరు కలిసి సులభంగా డబ్బులు సంపాదించి జల్సాగా జీవించాలని ఆలోచనకు వచ్చారని గతంలో రవి కి దొంగతనంలో అనుభవం ఉండడంతో దొంగతనానికి పాల్పడితే జల్సా గా బతకవచ్చని ఆలోచనతో సుల్తానాబాద్ మండలంలోని దేవునిపల్లి లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం వద్ద ఉదయం నుండి సాయంత్రం వరకు రెక్కీ నిర్వహించి దేవాలయంలో గంగాళం తో పాటు యాగశాల వద్ద ఉన్న నాగే పడిగే రెండింటి బరువు 15 కిలోలు రెండు ఇత్తడివి చోరీకి పాల్పడి వాటిని విక్రయించేందుకు కరీంనగర్ తరలిస్తుండగా నారాయణపూర్ ఎక్స్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనానికి పాల్పడినట్లు అంగీకరించాలని ఇద్దరిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో దీక్ష తీసుకున్న వెయ్యి మంది స్వాములు

**భక్తులతో కిక్కరేసిపోయిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం**

**దిన దిన అభివృద్ధి చెందుతున్న పాము బండ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం**



**చిగురుమామిడి మే 10(ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి పాంబండ శ్రీ స్వయంభూ పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం శనివారం ఆంజనేయస్వామి దీక్ష పరులతో పాటు,భక్తులతో కిక్కిరిసి పోయింది.కోరిన కోరికలు తీర్చే ఈ ఆంజనేయ దేవస్థానంకు తెలంగాణలోని పలు జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి వారి మొక్కులు చెల్లించుకున్నారు.పంచముఖ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని దాదాపు వెయ్యి మంది స్వాములు ఏక దశ మండల దీక్ష తీసుకున్నారు.భక్తుల రాకతో దినదినాభివృద్ధి చెందుతున్న ఈ ఆలయ ప్రాంగణంలో నూతనంగా అన్నీ హంగులతో కూడిన దేవస్థానాన్ని నిర్మించారు. శ్రీశ్రీగురూజీ హుమేష్ స్వామి వారి చేతుల మీదుగా భక్తులు ఆంజనేయ స్వామి దీక్ష తీసుకున్నారు.అలాగే భక్తులు మాట్లాడుతూ పంచముఖ ఆంజనేయ స్వామిని దగర్శించుకోవడం ఆనందంగా ఉంది,కోరుకున్న కోరికలు తీర్చడమే కాదు స్వామి దర్శనంతో అంతా మంచి జరుగుతుందని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.అలాగే ఈ నెల 22హనుమాన్ జయంతి,23న నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠ ఉందని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.స్వామి వారి సేవలో గురూజీ హుమేష్ స్వామితో పాటు తెరాల అమర్,సుంకరి శ్రీనివాస్,శివ క్రిష్ణ,సంతోష్, చిట్టంపెల్లి రాజు,స్వామి,లీట్ల బాల స్వామి,మార్కెట్ సాయి స్వామి,మారుతీ, వంశీ, బొట్టు స్వామి, చుక్క రాజు స్వామి, ప్రవీణ్, వేణు స్వామి, గణేష్ స్వామి, డబల్ స్వామి,అజిత్, రమేష్, రాహుల్ తదితర స్వాములు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి చేపల ఉత్పత్తిదారుల కంపెనీతో ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**ఫిషరీస్ ఔట్లెట్ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్ జయప్రకాష్...**



**చిగురుమామిడి మే10 (ప్రజా జ్యోతి):** వినియోగదారుల కు నాణ్యమైన చేపలను విక్రయిస్తూ ఆర్థిక అభివృద్ధి సాధించాలని,చేపలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని ఫిషరీస్ ఔట్లెట్ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్ జయప్రకాష్ తెలిపారు.శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ పరిధిలోని పెసరిపల్లేలో సుందరగిరి పెద్దమ్మ తల్లి చేపల ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ను నాబార్డ్ సహకారంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫిషరీస్ ఔట్లెట్ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్ జయప్రకాష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అలాగే లైవ్ ఫిష్,నాణ్యమైన చేపలు కొర్రమీను,రవ్వులు,బొచ్చేలు, బంగారు తీగ చేపలను విక్రయించనున్నట్లు పెసరి రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఎఫ్ పి ఓ సి ఈ ఓ పెసరి రాజు,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గందే సంతోష్, కొమురయ్య,పెసరు ఐలేష్, సదానందము,లింగయ్య,రెడ్డి మల్లేష్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక స్వేచ్ఛను హరించడం సరికాదు

**- ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కామని రవీందర్**



**హుజురాబాద్, మే 10, ప్రజా జ్యోతి :** పత్రిక స్వేచ్ఛను హరించడం సరైంది కాదని, సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై పోలీసుల దాడి హేయమైన చర్య అని టియుడబ్ల్యూజే (ఐజెయు) జిల్లా ఉపాధ్యక్షులు నంబి భరణి కుమార్, హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కామని రవీందర్ లు అన్నారు. ధనుంజయ రెడ్డి ఇంటిపై ఆంధ్ర ప్రదేశ్ పోలీసులు దాడి చేయడం నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిజం ప్రత్యేక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండా పోలీసులు సాక్షి ఎడిటర్ ఇంటిపై దాడి చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాత్రికేయులపై దాడులు మానుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చిరుకమరి సత్యరాజ్, ముష్కే శ్రీనివాస్, మచ్చిక చందు, పడాల రమేష్, కేదాసి శ్రీధర్, బత్తుల రాజలింగం, మంతెన కిరణ్ బాబు, టేకుల సాగర్, అర్షద్ అజీమ్, కుడి కాల సాయిలు, ఫహీం, నాగవెల్లి రాజు, భారత రజనీకాంత్, గోస్కుల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో ఏం జరుగుతుంది..?

**నిధుల గోల్ మాల్ జరిగింది నిజమేనా..?**

**ఈ డి తో విచారణ జరిపించాలి**

**జమ్మికుంట, మే 10 (ప్రజాజ్యోతి) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అయ్యప్పస్వామి దేవాలయం లో నిధులు గోల్ మాల్ జరిగినట్లు గత నెల రోజులుగా సోషల్ మీడియాలో ఇతర మాధ్యమాల ద్వారా ప్రచారం జరుగుతున్నడంతో పట్టణ మండల ప్రజలకు ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు.. స్వామియే శరణమయ్యప్ప అంటూ ఎంతో మంది భక్తులు అపర శబరిమలై గా పేరుపొందిన జమ్మికుంట లోని అయ్యప్ప స్వామి ఆలయానికి తరలివచ్చి ప్రతినిత్యం ప్రత్యేక పూజలు చేసి అయ్యప్ప స్వామిని పూజిస్తూ భక్తిశ్రద్ధలతో నియమ నిష్టలతో ఎంతో పవిత్రంగా కొలిచే ఆలయంపై నీలి నీడలు కమ్ముకున్నాయా అనే సందేహం జమ్మికుంటలో వినబడుతుంది. అయ్యప్ప స్వామి ఆలయం పై కొంతమంది గురు స్వాములు సోషల్ మీడియా వేదికగా ఆలయంలో నిధులు అవకతవకలు జరిగాయని విచారణ చేపట్టాలని సోషల్ మీడియా ద్వారా ప్రజలందరికీ తెలిసేలా చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఇదే విషయంపై అజ్ఞాత వ్యక్తి కరపత్రాలు పోస్టల్ శాఖ ద్వారా పంపించి కొంతమంది పేర్లను బహిరంగంగానే తెలుపుతూ వారిపై చర్యలు తీసుకోవాలని విచారణ చేపట్టాలని ప్రకటన విడుదల చేశారు. ఈ విషయం చిలికి చిలికి చివరకు పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది. నేడు జరగబోయే కీలక సమావేశానికి సిద్ధం అవుతుండగా అకస్మాత్తుగా శనివారం ఒకరోజు ముందుగానే అయ్యప్ప స్వామి ఆలయంలో అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చిన వ్యక్తి చేత మీరు కంప్లైంట్ విత్ డ్రా చేసుకుంటున్నాను పాలకవర్గంతో కలిసి పనిచేస్తానని చెప్పడం మిగతా భక్తులకు ఆగ్రహావేశాలను తెచ్చిపెట్టింది. వారం రోజుల క్రితం పాలకవర్గాన్ని వ్యతిరేకించిన వ్యక్తి ఉన్నపలంగా మాట మార్చడం వెనక భారీ ఎత్తున నగదు చేతులు మారాయని స్థానికంగా చర్చ జరుగుతుంది. కొందరు భక్తులు జమ్మికుంట అయ్యప్ప దేవాలయంలో జరిగిన అవినీతి పైన న్యాయస్థానం సుమోటో గా స్వీకరించి కేసు నమోదు చేసి ఈడి చేత విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి తెల్ల రేషన్ కార్డు

**సన్న బియ్యంతో పేదల కుటుంబాల్లో ఆనందం**

**కాంగ్రెస్ యువజన నాయకులు పాతకాల రమేష్**



**జమ్మికుంట,మే10( ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ వచ్చిందని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 15వ వార్డ్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ పాతకాల రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తూ వారి కళ్ళల్లో ఆనందం చూసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గొప్ప పథకానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.. గత పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. పది సంవత్సరాలుగా ప్రజలు ఎదురు చూస్తున్నప్పటికీ.. అప్పటి ప్రభుత్వ అధికారులు స్పందించలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి లబ్ధిదారులకి రేషన్ కార్డులు అందిస్తూ వారికి సన్న బియ్యాన్ని కూడా అందిస్తుందని తెలిపారు. గతంలో రేషన్ కార్డ్ కొరకు దరఖాస్తు చేసుకోగా.. అర్హులైన వారందరికి రేషన్ కార్డులు వచ్చాయని అన్నారు. రేషన్ కార్డు పొందిన ప్రతి కుటుంబం సన్నబియ్యాన్ని రేషన్ షాప్ ల ద్వారా తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. వార్డులో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## వీర జవాన్ మురళికి ఘన నివాళి

**కోనరావుపేట:మే.10(ప్రజా జ్యోతి):**మండలం లోని నిమ్మపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జవాన్ మురళి నాయక్ చిత్ర పటానికి పూలు వేసి,జ్యోహార్ మురళి నాయక్ అంటూ నినాదాలు చేసి, దేశ రక్షణ కోసం జరిగిన యుద్ధంలో వీర మరణం చెందడం



గర్వించదగినవిషయం అని అమరుడు మురళినాయక్ కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇచ్చి ఆర్థికంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో లంబాడిలా ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ్ బానోత్ నరేష్ నాయక్,నాయకులు ఎండీ అజీమ్ ఫాష,భాశెట్టి నాగరాజు,వాల్య నాయక్,గూడూరి నరహరి,దొంతరవేణి శ్రీనివాస్, మల్యాల మనోజ్ కుమార్, అవుదుత శ్రీధర్,రాజు నాయక్,మధుకర్,ఎలగందుల లవణ్ కుమార్,దప్పుల సంతోష్,ఇస్లావత్ రాజు, మోహన్,భూపతి,పంతల్, ఎల్లయ్య,రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా ఖని లో ర్యాలీ



**గోదావరిఖని , మే 10 (ప్రజా జ్యోతి):**
ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాదాన్ని అణిచేందకు పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా గోదావరిఖనిలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు.శనివారం రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేషన్ కార్యాలయం టీ జంక్షన్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన చౌరస్తా వరకు సాగింది.భారీ జాతీయ పతాకం తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు బల్మూరి అమరేందర్ రావు మాట్లాడుతూ పాక్ పాలకులు,ఉగ్రవాదులు ఎవరైనా సరే భారతదేశ సార్వభౌమత్వంపై దాడి చేయాలనే చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిమంతెన శ్రీనివాస్,జాయింట్ సెక్రెటరీ చెరుకు బుచ్చి రెడ్డి,కోశాధికారి తూముల అశోక్ రావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ,పాత్రికేయులు జీవన్ బాబు,కల్చరల్ సెక్రెటరీ చందుపట్ల తిరుపతి రెడ్డి,చింతల రాజి రెడ్డి,చందుపట్ల మల్లారెడ్డి,మారుపాక రాజేంద్ర కుమార్,బంక రామస్వామి, కొమురవెల్లి సుధాకర్,బండారి ఓదెలు,ప్రముఖ న్యాయవాది భాగవతుల శాంతన్ కుమార్,బయ్యగోని శ్రీనివాస్,నలుమాసు సత్యనారాయణ,కొత్త శ్రీనివాస్ రెడ్డి,పోలాడి శ్రీనివాస రావు,చింతకింది కృష్ణ, తూముల సంతోష్ రావు,పసుల రాము,నరేడ్ల సదయ్య,రుద్రబట్ల ప్రవీణ్ పాల్గొన్నారు.

## వడ దెబ్బ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జమ్మికుంట, మే10( ప్రజాజ్యోతి):**
జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగంపేట గ్రామములో వ్యవసాయ కూలీలకు, ఉపాధి హామీ కూలీలకు వడ దెబ్బ పై హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి అవగాహన కల్పించారు.. వేసవి ఎండల




తీవ్రతలకు ఉష్ణ గ్రతలు పెరగటం వల్ల ప్రజలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం వుందని, వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.. వడ దెబ్బ నివారణకై రోజుకి 15 గ్లాసుల నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మ రసం తాగాలని సూచించారు.. ఎండ వేడిమికి డి హైడ్రెషన్ నివారణకు ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. కూలీలందరికి ఓ ఆర్ ఎస్ పాకెట్స్ ని పంపిణీ చేసినారు..ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఏఎన్ఎం తిరుమల, ఆశా కార్యకర్త సరిత, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించవద్దు

**-లారీల సరఫరా ఆలస్యం వలన ధాన్యం తడిస్తే లారీల కాంట్రాక్టర్ దే బాధ్యత**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**కొనరావుపేట:మే.10(ప్రజజ్యోతి):**
కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే రైతుల ధాన్యంలో ఎలాంటి కోతలు విధించవద్దని రైస్ మిల్లర్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.కోనరావుపేట మండలం బావుసాయిపేట, గోవిందరావుపేట తండా, వట్టిమల్ల, గొల్లపల్లి, నిమ్మపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి. ధాన్యం కొనుగోళ్ళ తీరును అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారు? ఇంకా ఎంత ధాన్యం వచ్చే అవకాశం ఉంది అని ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడాతు లారీ కాంట్రాక్టర్ లు ప్రతి సెంటర్ కు లారీలను సకాలంలో ఏర్పాటు చేయాలని, కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు అకాల వర్షాలకు తడవకుండా రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. సకాలంలో లారీల సరఫరా సకాలంలో చేయకుండా జాప్యం వలన అకాల వర్షాలకు ధాన్యం తడిస్తే వారికి సంబంధిత లారీల కాంట్రాక్టర్ కు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యంలో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించకుండా ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని లేనియెడల వారిపై ఎస్మ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకొనబడుతాయని మిల్లర్లను, లారీ కాంట్రాక్టర్లను కలెక్టర్ ఆదేశించారు.



**రైతులు ఆందోళన చెందవద్దు:**కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు లారీల కొరత లేదని స్పష్టం చేశారు. వాహనాల గురించి రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఏపీఎం లు తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు
కలెక్టర్ వెంట డీఆర్డీఓ శేషాద్రి, ఐకేపీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి.

**జమ్మికుంట, మే10( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్సి ఇంచార్జ్ అయిత రాధాకృష్ణ మాతృమూర్తి రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న దివంగత నేత తుమ్మేటి సమ్మిరెడ్డి కుమారుడు ప్రవీణ్ రెడ్డి శనివారం విలాసాగర్ లోని ఆయన నివాసానికి చేరుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యలక్ష్మి మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని కుటుంబానికి ఆ భగవంతుడు అండగా ఉండాలని మనస్పూర్తిగా ప్రార్థిస్తున్నట్లు ప్రవీణ్ రెడ్డి తెలిపారు.
??? **తండ్రి బాటలోనే తనయుడు:**దివంగత నేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి హుజురాబాద్ నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చిన నేను ఉన్నాను ఆ కుటుంబానికి అండగా నిలబడే వారని అలాంటి నాయకుడి లక్షణాలతో ఆయన కుమారుడు తండ్రి బాటలో పయనిస్తూ మృతుల కుటుంబాలను పరామర్శిస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా



పేరు తెచ్చుకుంటున్నాడు అని స్థానిక నేత అంటున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎంపీ సలీం వినోద్ తదితరులు పాల్గొన్నారు..

## మోహనరావుపేటలో మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు వర్ధంతి వేడుకలు



**కోరుట్ల మే 10 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
కోరుట్ల మండలంలోని మోహనరావుపేట గ్రామంలో స్వర్గీయ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు రత్నాకర్ రావుకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్యాల కిషన్ రావు, నాయకులు సరికెళ్ళ నరేష్, జాగర్ల మహేష్, సంద మహేష్, జాగర్ల రెడ్డి, శనిగరపు రాజయ్య, పత్తిపాక రాజేందర్, లింగంపల్లి నరేష్, శనిగరపు రాజేష్, గుండవేణి రాజలింగం, నల్ల శ్రవణ్, నల్ల శేఖర్, బీనవేణి మల్లేష్, జాన చంద్రశేఖర్, శనిగరపు అరవింద్, జాగర్ల నరేష్, సరికేల్ల సోంబాబు, సంద రాజేష్, నల్ల బాబు, బద్ది రెడ్డి, దొడ్డి తిరుపతి, అడ్లగట్టు రవి, పెండెం హరీష్, సింగం ఖాసీం,.ఎల్ల ధర్మయ్య, దువ్వక కృష్ణ, ఎల్ల నవీన్, నల్ల రాజయ్య, అలకుంట నాంపల్లి, ఇప్ప రాజన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.